క్లుప్తంగా

హోమ్ ఓటింగ్‌పై అవగాహన


తహసీల్దార్ రామకృష్ణ

చింతపల్లిరూరల్: దివ్యాంగులు, 85 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించింది. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ టి.రామకృష్ణ, సెక్టార్ అధికారులు, బూత్ లెవల్ అధికారులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 1200 మంది దివ్యాంగులు, వృద్ధులు ఉన్నారన్నారు. కదల్లేని పరిస్థితుల్లో ఉన్నవారిని గుర్తించి, హోమ్ ఓటింగ్‌కు అవసరమైన వారిని గుర్తించి, ఫారం-12 డీ ద్వారా పూర్తి సమాచారం అందించాలని కోరారు. ప్రతి బూత్ పరిధిలో తరచు ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న నాయకులు

ఎటపాక: మండలంలోని పట్టుచీర గ్రామంలో మంగళవారం జరుగుతున్న ఉపాధి హామీ పనులను సీపీఎం నాయకులు మంగళవారం పరిశీలించారు. ఎంపీటీసీ సభ్యుడు రాజు, డివిజన్ సహాయ కార్యదర్శి రాము తదితరులు మాట్లాడుతూ కూలీల ఆన్‌లైన్ హాజరులో సర్వర్ సమస్యతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. మాన్యువల్‌గా హాజరు నమోదును పునరుద్ధరించాలని, పనుల ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని, కూలీలకు మజ్జిగ అందించాలని కోరారు. బ్రహ్మం, మూతయ్య, చంటి, బాబు, వెంకటేష్ తదితరులున్నారు.

ఉన్నత చదువులతోనే బంగారు భవిష్యత్


స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ చిట్టి అబ్బాయి, సిబ్బంది

పాడేరు రూరల్(హుకుంపేట): విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి పెడితే బంగారు భవిష్యత్ ఉంటుందని స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వనము చిట్టి అబ్బాయి చెప్పారు. స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్, కేరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులకు పీజీ సెట్, బ్యాంకింగ్, ఏపీపీఎస్సీ, యూపీఎస్సీ తదితర పోటీ పరీక్షలపై అవగాహన కల్పించి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉన్నత చదవులపై దృష్టి సారించాలన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్.రసూల్, సిబ్బంది కోటేశ్వరరావు, రమేష్‌బాబు, గౌరీశంకర్, గణేష్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

139 మందికి వైద్య పరీక్షలు

హుకుంపేట: మండలంలోని తీగలవలస పంచాయతీ కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 139మందికి వైద్య సేవలందించినట్టు చెప్పారు. ప్రతీ మంగళవారం, శుక్రవారం పంచాయతీల పరిధిల్లో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నమని, గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ప్రవీణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పాఠశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తులు

మాడగుల రూరల్: ఎల్.పొన్నవోలు శివారు నరసయ్యపేట(దిబ్బూరు) ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ఖాళీ సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు బావరాజు అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతిలో 20 సీట్లు, ఆరో తరగతిలో 60 సీట్లు, ఎనిమిదో తరగతిలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆయా తరగతుల్లో చేరే విద్యార్థులు ప్రభుత్వ ప్రోత్సాహకాలతోపాటు ఏపీ గిరిజన సంక్షేమ శాఖ అందించే సదుపాయాలు పొందవచ్చన్నారు. పూర్తి వివరాలకు 9492989123 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఊరు మారింది

- మెరుగైన రహదారి
- లక్షలాది రూపాయలతో ఆర్‌బీకే, గ్రామ సచివాలయాల నిర్మాణం
- గిరిజనుల హర్షాతిరేకాలు



సొవ్వ రహదారి

ప్రగతి పథంలో సొవ్వ


నిర్మాణంలో ఉన్న ఆర్‌బీకే భవనం


నిర్మాణంలో ఉన్న సచివాలయం భవనం

డుంబ్రిగుడ (అరకులోయటౌన్): ఆ గ్రామానికి దశాబ్దాలుగా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి.. సరైన దారి లేదు.. ఎక్కడికి వెళ్లాలన్నా కాలినడకే శరణ్యం. రవాణా సౌకర్యం లేక నానా అవస్థలు పడ్డారు..ఇదంతా టీడీపీ ప్రభుత్వ పాలనలో సొవ్వ పంచాయతీ వాసులు పడిన ఇక్కట్లు... అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం మన్య ప్రాంతలో సమస్యలపై కనీసం స్పందించలేదు. మేజర్ పంచాయతీలతో పాటు గ్రామాలకు మౌలిక సదుపాయాలు ఉండేవి కావు... సమస్యలపై గిరిజనులు టీడీపీ పాలకులకు వినతులిచ్చినా పట్టించుకున్న దాఖలాలు లేవు.. దశాబ్దాలుగా సమస్యలతో గిరిజనులు సతమతమయ్యారు.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన్య ప్రాంత సమస్యలు ఒక్కొక్కటి పరిష్కారానికి నోచుకున్నాయి. శివారు గ్రామాల రహదారులకు మోక్షం కలిగింది. ప్రతి గ్రామంలో తాగునీరు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో వచ్చాయి. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మన్య ప్రాంతాభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించారు. ప్రతి పంచాయతీలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల నిర్మాణంతో పాటు పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేశారు. దశాబ్దాలుగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించారు.

అభివృద్ధి పనులకు నిధులు

మండలంలోని సొవ్వ పంచాయతీ రహదారికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే మోక్షం కలిగింది. తారు రోడ్డు వేసి రహదారి మెరుగుపరిచి, ప్రజల కష్టాలు తీర్చారు. అరకు-జైపూర్ జంక్షన్ నుంచి కిల్లోగుడ, సొవ్వ మీదుగా చమలపాడు వరకు 22 కిలోమీటర్ల సువిశాల రోడ్డు నిర్మాణం జరిగింది. ఇందులో 20.86 కిలోమీటర్ల తారురోడ్డు, 1.14 కిలోమీటర్ల సీసీ రోడ్డును నిర్మించారు. ఇందు కోసం రూ. 64,48,992లను ప్రభుత్వం కేటాయించింది. సొవ్వ పంచాయతీలో గ్రామ సచివాలయం నిర్మాణానికి రూ.45లక్షలు, రైతు భరోసా కేంద్రానికి రూ.20లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. సీఎం జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయని గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జగనన్న ప్రవేశపెట్టిన ఆర్‌బీకేలు ఏర్పాటైన తరువాత సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుతున్నాయని గిరిరైతులు చెబుతున్నారు. అంతే కాకుండా వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను కూడా ప్రభుత్వం అందిస్తోందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కష్టాలు తీరాయి



జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందుబాటులోకి వచ్చిన సచివాలయం వ్యవస్థ ద్వారా చెంతకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పనుల కోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగేవాళ్లం. నెలలు గడిచినా పనులు జరిగేవి కావు. ఇప్పుడు సీఎం జగనన్న పాలనలో గ్రామ సచివాలయాల ద్వారా గ్రామ వలంటీర్లతో ధ్రువీకరణ పత్రాలు, ఇతరత్రా సేవలన్నీ అందుతున్నాయి. సీఎం జగనన్న పాలనలో మా కష్టాలన్నీ తీరాయి.

– బాక తిరుమలరావు, సొవ్వ పంచాయతీ, డుంబ్రిగుడ మండలం

జగనన్నకు రుణపడి ఉంటాం

మా గ్రామానికి 30 ఏళ్ల క్రితం వేసి రోడ్డు శిథిలావస్థకు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడి రాకపోకలు సాగించేవారు. రవాణా వ్యవస్థ లేక అవస్థలు పడ్డాం. వర్షాకాలంలో చిత్తడి దారిపై ప్రయాణం నరకయాతనగా ఉండేది. పలుమార్లు టీడీపీ పాలకులకు వినతులిచ్చినా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ రూపురేఖలు మారాయి. మా గ్రామానికి రోడ్డును నిర్మాణం జరిగింది. రవాణా సౌకర్యం అందుబాటులో వచ్చింది. ఏళ్ల నాటి గ్రామస్తుల రోడ్డు కల సాకారమైంది. మేమంతా జగనన్నకు రుణపడి ఉంటాం.

– పాంగి నర్సింగరావు, కమలబంధ గ్రామం, సొవ్వ పంచాయతీ, డుంబ్రిగుడ మండలం

నామినేషన్‌కు తరలిరండి


మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు

ముంచంగిపుట్టు: అరకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం, ఈ నెల 22న నామినేషన్ దాఖలు చేయనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో నేతలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అరకు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం నామినేషన్ ప్రక్రియకు మండలం నుంచి భారీస్థాయిలో తరలివెళ్లాలని, నామినేషన్ ఒక పండుగలా జరగాలని, అందరూ అరకు వెళ్లేందుకు 22న సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఎంపీపీ సీతమ్మ, జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ జగబంధు, నేతలు పాల్గొన్నారు.

అత్యవసర నంబర్లపై అవగాహన

చోడవరం రూరల్: ప్రతి విద్యార్థి భద్రత, విపత్తులకు సంబంధించిన అత్యవసర సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు తెలుసుకుని ఉండాలని ప్రిన్సిపాల్ టి.రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు చోడవరం అగ్నిమాపకదళ సిబ్బందితో అవగాహన కల్పించారు. ఫైర్ ఆఫీసర్ బి.వి.రామస్వామి మాట్లాడుతూ 100, 101, 102, 104, 108 నంబర్ల ద్వారా కలిగే సహాయం గురించి తెలిసి ఉండాలన్నారు.

భక్తిశ్రద్ధలతో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ


పూజల్లో పాల్గొన్న భక్తులు

జి.మాడుగుల: మండలంలో సొలభం పంచాయతీ ఎస్.కొత్తూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా వేదపండితుల మంత్రోచ్ఛరణలతో సీతారాములు విగ్రహ ప్రతిష్ఠ మంగళవారం ఘనంగా జరిగింది. ఎస్ కొత్తూరు గ్రామంలో గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి భక్తి శ్రద్ధలతో శ్రీ రామ భజన కార్యక్రమంతో ఆదివారం నుంచి మంగళవారం మూడు రోజుల పాటు థింసా నృత్యాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్ర వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీరామ, లక్ష్మణ, సీత, ఆంజనేయస్వామి విగ్రహాలను అందజేశారు. అన్నసంతర్పణ కార్యక్రమం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గౌవర చిరంజీవినాయుడు, ఉపాధ్యక్షుడు రొబ్బా రాంబాబు, నాయకులు సింహాచలం, మత్స్యకొండనాయుడు, ప్రభాకరరావు, సింహాచలం, రామలింగంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు


ముస్తాబైన పట్టాభిరామచంద్రస్వామివారి ఆలయం

అడ్డతీగల: నేడు శ్రీరామనవమి ఉత్సవాలతో పాటు సీతా రామచంద్రుల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య తెలిపారు. స్వామి అమ్మవార్ల కల్యాణానికి రాజమహేంద్రవరం సమీపాన కొంతమూరులోని సదానంద సరస్వతి ఆశ్రమం నుంచి నూతన వస్త్రాలు, స్వామి వార్ల కల్యాణ సామగ్రి వంటివి అందజేశారన్నారు. లోక కళ్యాణ రాముడు కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు.

కూనవరం: మండలంలోని కూనవరం గ్రామంలో ప్రాచీన ఆలయమైన శ్రీ పట్టాభిరామచంద్రస్వామి ఆలయం బుధవారం నిర్వహించనున్న సీతారాముల కల్యాణ వేడుకకు ముస్తాబైంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయానికి రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దారు. కల్యాణానికి తిలకించేందుకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం చలువపందిళ్లు వేశారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి


లింగవరంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సంతోష్‌కుమార్

వై.రామవరం: మండలంలోని దారగడ్డ పంచాయతీ లింగవరం గ్రామంలో ఎస్ఐ ఎం.సంతోష్‌కుమార్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. ఓటు ప్రాధాన్యతను వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం ప్రధాన రహదారిలోని అనుమానస్పద ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ డి-42 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంటు ఎం.ఎల్.నాయుడు, అడిషనల్ ఎస్ఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే జగనన్నపై దాడి


మాట్లాడుతున్న యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్

అరకులోయ రూరల్: ఓటమి భయంతోనే సీఎం జగనన్నపై టీడీపీ గుండాలు దాడికి పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ చెప్పారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగనన్నపై దాడి టీడీపీ కుట్ర అని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీడీపీ రౌడీలతో దాడులకు బరితెగిస్తోందని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారని గుణపాఠం చెబుతారన్నారు. టీడీపీకి గడ్డుకాలం రావడంతో పాటు ముఖ్యమంత్రికి జగనన్నకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. ప్రజలంతా వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్నారని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే పదవి చేపట్టడం ఖాయమన్నారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్(శ్రీను), నాయకులు శెట్టి వెంకటరావు, సోమేష్, శంకర్, శెట్టి రామారావు, గెన్ను, గోపాల్, నగేష్ పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం


అంబపడలో జై జగన్ నినాదాలు చేస్తున్న నాయకులు. గ్రామస్తులు


హుకుంపేట మండలం ఓల్డా పంచాయతీలో ఉపాధి కూలీలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, నాయకులు


లోచలిపుట్టులో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు శివరత్నం


హుకుంపేట: జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గిరిజనుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి, ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, గిరిజన ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ గిరిజన సంక్షేమాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమైందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపిద్దామని పిలుపునిచ్చారు. మండలంలోని ఓల్డా పంచాయతీ కేంద్రంతో పాటు నిమ్మలపాడు, కేతంపాలేం, పేడ్‌రాయి, నూర్పురాయి, నిట్టాపుట్టు, ఇసుకగరువు, వీరుండ, పెద్దపాడు, మెట్టవలస గ్రామాల్లో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సింహాచలం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నబ్బి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, సర్పంచ్‌లు బొంజుబాబు, అప్పలనాయుడు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. నాయకులు మత్స్యలింగం, సింహాచలం, మహేష్, సూరిబాబు, రాజారావు, చిన్నయ్య, వెంకట్,శ్రీ ను తదితరులు పాల్గొన్నారు.


పెదబయలు: పర్రెడ పంచాయతీ అంబపడ, తమరడ గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్ర అగ్రో డైరెక్టర్ సన్యాసి, సర్పంచ్ రవిశంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధనలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వెంకయ్య, ఉప సర్పంచ్ రవికుమార్, నాయకులు గంగాభవాని, సూర్యనారాయణ, అనిత, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్(హుకుంపేట): మండలంలోని లోచలిపుట్టులో పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు సతీమణి, గూడెం కొత్తవీధి జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు శివరత్నం మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ కనకలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రామసత్యవతి, ఎంపీటీసీ సభ్యురాలు చిట్టమ్మ, నాయకులు సుశీల, ఊర్వశి, రాణి తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు, వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని, ఇందుకోసం పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని గ్రామాల్లో ప్రజలను అభ్యర్థించాలని కోరారు. ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్‌లు రాంబాబు, హనుమంతరావు, నాయకులు సీతారాంనాయుడు, పండన్న, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలో లంబసింగి, తమ్మంగుల, చౌడుపల్లి, కొమ్మంగి, ఎర్రబొమ్మలు, అన్నవరం పంచాయతీ పరిధిలో బరింబంధ, సోమవారం, వంతలపాడు, చీకటిమామిడి, భీమనాపల్లి, అసరాడ, లింగుడి మెట్ట, అడ్డాల వీధి, తోటరాజుబంధ, జల్లూరిమెట్ట, బురదవీధి, రావిమానుపాకలు, నూతిబంధ గ్రామాల్లో ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, జెసీఎస్ కన్వీనర్ గణబాబు వేర్వేరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి అరుకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి. పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుని అత్యధిక మెజారీటీతో గెలిపించాలని వారు కోరారు. సర్పంచ్‌లు పుష్పలత, శాంతికుమారి, మహేశ్వరి, లక్ష్మయ్య, లలిత, పండయ్య, వైస్ ఎంపీపీలు వెంగళరావు, శారద, ట్రికార్ డైరెక్టర్ లోవరాజు, ఎంపీటీసీలు మీనాకుమారి, లోవరాజు, మోహన్‌రావు, వైస్ సర్పంచ్‌లు సత్యనారయణ, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ, నాయకులు సింహాచలం, సత్యనారాయణ, బెన్నస్వామి, రాజారావు తదితరులు పాల్గొన్నారు.


జి.మాడుగులలో సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ


తమ్మంగులలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య

అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి


పెంటారావు (ఫైల్)

రాజవొమ్మంగి: రాజవొమ్మంగికి చెందిన ఏపీఎస్‌పీ కానిస్టేబుల్ మిరియాల పెంటారావు (42) మంగళవారం మృతి చెందారు. ఆయన కాకినాడలో పనిచేస్తు, అనారోగ్యం కారణంగా గత కొద్ది రోజులుగా ఇంటి వద్దనే ఉంటున్నారు. కాగా ఆయన పరిస్థితి విషమించి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. పెంటారావుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఆర్ఐ శ్రీనివాసరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కార కార్యక్రమాల నిమిత్తం రూ. 25వేలు అందజేశారు. పెంటారావు మృతికి సహచర పోలీసు సిబ్బంది తదితరులు సంతాపం తెలిపారు.

ప్రశాంతంగా స్లాస్ పరీక్ష


పరీక్షను పరిశీలిస్తున్న ఎంఈవో సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మెర్జ్ అయిన నాల్గవ తరగతి విద్యార్థులకు మంగళవారం ఉపాధ్యాయులు స్లాస్(స్టేట్ లెవెల్ అచీవ్‌మెంట్ సర్వే) పరీక్ష నిర్వహించారు. ఇంగ్లిష్, తెలుగులలో సబ్జెక్టులలో విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలో 42 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షను ఎంఈవో సూరయ్యరెడ్డి పరిశీలించారు.